


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

March 10 - 16, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor & Publisher : Prof. M. James Stephen

సంపుటి : 3 | సంచిక : 109 | పేజీలు : 8




- యువతకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచన
- ఎకనామిక్ పవర్‌గా విశాఖ ఎదుగుతోంది
- భవిష్యత్‌లో మరో సిలికాన్ వ్యాలీగా నిలుస్తుంది
- ఈ మహా క్రతువులో మన ప్రాంత యువత భాగస్వాములు కావాలంటూ దిశానిర్దేశం
- ఏయూ వేదికగా 'విజన్ విశాఖ కాంక్లేవ్'
- విశాఖ విశిష్టత.. అభివృద్ధిని వివరించిన వక్తలు

# విజన్ విశాఖలో భాగస్వాములుకండి

## గ్లోబల్ సిటీగా విశాఖాభివృద్ధే.. సీఎం విజన్

- ఈ విజన్‌లో ఏయూ పూర్తిస్థాయిలో భాగస్వామి కావాలి
- రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి
- ఏయూ సాధించిన నాక్ ఏ ప్లస్ ప్లస్ సర్టిఫికేట్ విడుదల
- ఏయూకు ప్రతిష్టాత్మక గ్రీన్ యూనివర్సిటీ అవార్డ్

వివరాలు 4లో




**ఏయూ న్యూస్, మార్చి :** విజన్ విశాఖలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. ఏయూ వేదికగా ఇటీవల జరిగిన విజన్ విశాఖ కాంక్లేవ్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత 'విజన్ విశాఖ'లో భాగస్వాములు కావాల్సిన అవశ్యకతను వివరించడంతో పాటు భవిష్యత్‌తో విశాఖ ప్రపంచ పటంలో ఏ స్థాయిలో ఉండనుందో వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో విశాఖ అతితక్కువ సమయంలోనే అంతర్జాతీయ నగరంగా రూపాంతరం చెందబోతుందన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో విశాఖ రూపుదిద్దుకుంటూ అభివృద్ధి వైపు శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. ప్రపంచస్థాయి ప్రఖ్యాత నగరాలతో పోటీపడేందుకు అవసరమైన అన్ని వనరులు, మౌలిక వసతులు, భౌగోళిక హంగులు, సదుపాయాలు విశాఖ నగరానికి ఉన్నాయన్నారు. ఈ నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ తరువాయి 2 లో

# ఏయూ అంబేడ్కర్ చైర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైర్ 7 అంతర్జాతీయ, 13 జాతీయ పేటెంట్లు సాదించడం పట్ల భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫౌండేషన్ అభినందించింది. న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఫౌండేషన్ సమావేశంలో ఏయూ ఆంబేడ్కర్ చైర్.. చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పాల్గొని, ఫౌండేషన్ కార్యదర్శి సౌరబ్ గార్గ్‌కు నివేదికను అందజేశారు. 2023-24 సంవత్సరానికి మొత్తం 30 పేటెంట్లను సాధించినట్లు తెలిపారు. శ్రీకాకుళం ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిని గుర్తించడానికి బయోమెడికల్ చిత్రాలను విశ్లేషించే సాంకేతికతను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఏయూ అంబేడ్కర్ చైర్ చేస్తున్న కృషితో పాటు ఉద్దానం ప్రాంతంలో ప్రజలకు ఉపయుక్తంగా చేపట్టిన రీసెర్చ్ ఎంతో ప్రత్యేకమని సారభ్ గార్గ్ ఈ సందర్భంగా ప్రశంసించారు. డిజిటల్ సాంకేతికతను ఉపయుక్తంగా చేసుకొని గ్రామీణ ప్రాంతాలు, సామాజికాభివృద్ధికి చేపడుతున్న చర్యలను ఆచార్య స్టీఫెన్ ఆయనకు వివరించారు. పెందుర్తి మండలంలోని ఐదు గ్రామాలను దత్తత తీసుకుని.. ఆ గ్రామాల్లో సోలార్ వీధి దీపాలతో పాటు మౌళిక వసతులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యదర్శి అమిత్ కుమార్, జాయింట్ సెక్రటరీ బిశ్వరం జనీసన్మాల్, రాధిక చక్రవర్తితో పాటు దేశంలోని 201 అంబేడ్కర్ చైర్స్ చైర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

ఏయూని సందర్శించండి..

# స్టార్ హీరో అల్లు అర్జున్‌కు.. వీసీ ఆహ్వానం



**ఏయూ న్యూస్, మార్చి :** తెలుగు స్టార్ హీరో అల్లు అర్జున్‌తో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి భేటీ అయ్యారు. నగర పర్యటనలో ఉన్న అల్లు అర్జున్‌ను శనివారం సాయంత్రం వీసీ ఓ ప్రైవేట్ హొటల్‌లో కలిసి ఏయూకి ఆహ్వానించారు. గత కొన్నేళ్లుగా వర్సిటీ సాధిస్తున్న ప్రగతిని వివరించిన వీసీ ఏయూ ఇటీవల ఆధునీకరించిన ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను సందర్శించి వర్సిటీ విద్యార్థులతో ముచ్చటించాలని కోరారు.

సామర్థ్యాలు, నైపుణ్యాలను

# యువత నిత్యం 'రీబూట్' చేసుకోవాలి

**ఏయూ న్యూస్, మార్చి :** వ్యక్తిగత నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంపొందించుకునే విషయంలో యువత నిత్యం రీబూట్ అవుతూ వుండాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'రీబూట్ 2కె24' కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలకు, సామర్థ్యాలకు ఎప్పుడు పరిధి పెట్టుకోవద్దన్నారు. ఎప్పటికప్పుడు వ్యక్తిగత సామార్థ్యాల ను, నైపుణ్యాన్ని పెంచుకోవడంతో ద్వారా నేటి సాంకేతిక ప్రపంచంలో సత్తా చాటాలన్నారు. ఇంటర్‌లో మంచి మార్కులు, ఎంసెట్‌లో మంచి ర్యాంక్, మంచి కళాశాలలో ప్రవేశం, మంచి ఉద్యోగం, మంచి ప్యాకేజీ, గొప్ప ఇన్నోవేషన్ ఇలా ఎప్పటికప్పు డు లక్ష్యాలను మార్చుకుంటూ, ప్రతిభ ను మెరుగు పర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునే క్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చు కోవడం, రీబూట్ కావడం ఎంతో అవసర మన్నారు. ఈ ఏడాదిని లక్ష్యా న్ని పూర్తిచేస్తూనే వచ్చే ఏడాది ఏంటి, ఏంసాధించాలి అనే విధంగా యువత ఆలోచనలు ఉండాలన్నారు. రానున్న ఏడాదిలో ప్రణాళికను ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలన్నారు. సమాజ అవసరాలకు అనుగుణంగా తరువాయి 4 లో

# విజన్ విశాఖలో భాగస్వాములుకండి





▶▶ మొదటి పేజీ తరువాయి

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైజాగ్ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం లభించిందన్నారు. ఎకనామిక్ పవర్‌గానే కాకుండా గ్రోత్ కారిడార్‌గా కూడా విశాఖ అభివృద్ధి సాధిస్తోందన్నారు. పరిపాలనా రాజధానిగా ప్రకటించిన అనంతరం అభివృద్ధిలో మరింత వేగం పుంజుకుందన్నారు. రూ. వేల కోట్ల పెట్టుబడులతో విశాఖ మహానగరం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. రానున్న పదేళ్లలో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలతో పోటీ పడేలా ఎదుగుతోందన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ జీడీపీ వృద్ధి నమోదులో అగ్రగామిగా ఉందన్నారు. విశాఖపట్నం కూడా అందుకు తీసికట్టు కాదన్న ఆయన సిలికాన్ వ్యాలీ అభివృద్ధిలో స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ మాదిరిగానే విశాఖ అభివృద్ధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రియాశీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో ఏయూలో గొప్ప మార్పులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఏయూలో అందుబాటులోకి తెచ్చిన ఆ-హబ్ స్టార్టప్ సెంటర్ ద్వారా 177 కంపనీలు సేవలందిస్తున్నాయన్నారు. విశాఖలో భారీ పరిశ్రమలు, స్టీల్‌ప్లాంట్, షిప్ యార్డు, తూర్పు నావికదళ ప్రధాన కేంద్రం, బీహెచ్‌ఈఎల్, పోర్టులతో పాటు రోడ్డు, రవాణా సదుపాయాలు మెండుగా ఉన్నాయన్నారు. వేలాది ఎంఎస్‌ఎంఈలు ఇక్కడ సేవలు అందిస్తున్నాయన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, అదానీ డేటా సెంటర్, మూలపాలెం పోర్టు, షిపింగ్ హార్బర్లు, బీచ్ కారిదార్లు త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయన్నారు. విశాఖ-హైదరాబాద్, విజయవాడ-కడప-బెంగళూరులకు హైస్పీడ్ రైల్ కారిడార్ కోసం ప్రధానితో చర్చిస్తాన్నట్లు సీఎం వెల్లడించారన్నారు. విశాఖతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఇంతటి ముందుచూపుతో ముందుకు వెళుతున్న సీఎం జగన్ ఆలోచనలకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయనకు మనమంతా సహకరించి విజన్ విశాఖలో భాగస్వాములుగా నిలుద్దామంటూ పిలుపునిచ్చారు. ఏయూ వ్యవస్థాపకుడు ఆచార్య సీఆర్ రెడ్డి వందేళ్ల క్రితమే విశాఖ ప్రాముఖ్యతను గుర్తించి విశాఖను సిటి ఆఫ్ డెస్టినీగా పేర్కొనడంతో పాటు విశాఖ సముద్రతీరాన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు. ప్రతి విశాఖ వాసి విజన్ విశాఖలో భాగస్వామిగా నిలవాలని పేర్కొన్న వీసీ విశాఖ కోసం నావంతు ఏం చేయాలనే ఆలోచనతో ముందుకు రావాలన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ విశాఖ అందమైన భౌగోళిక సౌందర్యం, మంచి మనుషులు ప్రకృతి ఇచ్చిన వరం అన్నారు. మన విశాఖను అభివృద్ధి చేసుకోవడంలో మనమంతా భాగస్వాములుగా నిలవాలన్నారు. ఈ విషయంలో విశాఖ విద్యావేత్తలు, మేధావులు మౌనం వహించరాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజన్‌కు అనుగుణంగా విశాఖను అభివృద్ధి ముంగిట నిలపేందుకు కదిలిరావాలన్నారు. వారి ఐడియాలజీని ప్రత్యేక్షంగా, పరోక్షంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటవ్ మీడియా సీఈవో రాహుల్ రాఘవేంద్ర, స్టూడెంట్ ట్రైబ్ సీఈవో సాయిచరణ్, విశాఖ ఆటోనగర్ స్మాల్ స్కిల్ ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్, దామోదర్ సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ వీసీ ఆచార్య డి.సూర్యప్రకాశరావు, ఐఐఎం విశాఖ ఫీల్డ్ సీఈవో గుహేష్ రామనాథన్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఏయూ పార్మశీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, ఓఎస్‌డీ ఆచార్య కృష్ణమోహన్, పలువురు ఏయూ ఉన్నతాధికారులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఏయూతో పాటు నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరూ బ్రాండ్ అంబాసిడర్లే



విశాఖపట్నం గురించి అంతర్జాతీయంగా ప్రత్యేకంగా ప్రచారం చేయనవసరంలేదు. ఇక్కడి వారితో పాటు ఈ ప్రాంతాన్ని సందర్శించినవారంతా వైజాగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లే. ఇక్కడ ప్రఖ్యాత పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈలు, కేంద్ర ప్రభుత్వ, రక్షణరంగ సంస్థలు, విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. విశాఖ ఎందరికో మంచి అవకాశాలు కల్పిస్తోంది. అందుకే ఈ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది.

– బీకే సాహు, చైర్మన్, నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్

## ఇది పెట్టుబడుల నగరం



విశాఖ పెట్టుబడులను ఆకర్షించే నగరం. ఇక్కడ ఉన్నన్ని వనరులు రాష్ట్రంలో మరెక్కడా లేవు. అన్ని రకాల రవాణా సదుపాయాలూ విశాఖకు ఉన్నాయి. ఇన్ని అవకాశాలు ఉండటంతో పరిశ్రమలు పెద్దసంఖ్యలో ఏర్పాటవుతున్నాయి. వ్యాపార ఉన్నతిలో విశాఖ ప్రత్యేకంగా నిలుస్తుంది.

– ఆంజనేయవర్మ, వైస్ ప్రెసిడెంట్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్

## సీఎంకు ప్రత్యేక విజన్ ఉంది



పుష్కలమైన వనరులు ఇప్పటికే విశాఖ మహానగరానికి ఉన్నాయి. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా ఈ నగరం దూసుకుపోతోంది. మంచి కనెక్టివిటీ ఉంది. ఇప్పటివరకు రాష్ట్రాన్ని మంచిగా ఐదారుగురు ముఖ్యమంత్రులు పాలించారు. వీరిలో ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ స్ట్రాంగ్ లీడర్. రాష్ట్రంతో పాటు విశాఖ అభివృద్ధికి ప్రత్యేక విజన్‌తో ఆయన పాటుపడుతున్నారు.

– డి.సూర్యప్రకాశరావు, వీసీ, దామోదర్ సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ

## మన విశాఖ.. మన బాధ్యతే



మన ఇల్లును మనం చక్కదిద్దుకున్న మాదిరిగానే మన విశాఖను అభివృద్ధి దిశగా చక్కదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇందుకు అనుగుణంగా అవకాశాలను మనమే కల్పించాలి. విశాఖ పరిపాలన రాజధానిగా నిలిస్తే అంతర్జాతీయ నగరాలకు దీటుగా దూసుకుపోతుంది. ఇందులో మనందిరి భాగస్వామ్యం ఉండాలి. ఏపీలోని ప్రతిఒక్కరి మూలాలు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయం నుంచే మనం విశాఖ అభివృద్ధిలో భాగస్వాములు అవుదాం.

– రాహుల్ రాఘవేంద్ర, సీఈఓ, ఇన్ఫినిటవమ్ మీడియా

## ఏయూఈఈటీ 2024 షెడ్యూల్ విడుదల

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో సెల్ఫ్ సపోర్ట్ విధానంలో పలు ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏయూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 (ఏయూఈఈటీ) నోటిఫి కేషన్ విడుదల చేసినట్లు ప్రవేశాల సంచాల కులు డీఏ నాయుడు తెలిపారు. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 24వ తేదీ వరకు ఆసక్తి గల వారు. దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రూ.750 ఆపరాధ రుసుంతో మే 1వరకు దరఖాస్తులను స్వీకరిస్తారన్నారు. హాల్ టికెట్లను మే 3వ తేదీ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు రుసుంగా రూ.1200, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.1,000 చెల్లించాలని పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, విజయ వాడ, గుంటూరు, తిరుపతి, కడపలోని పరీక్ష కేంద్రాలలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం విద్యార్థులు www.audoa andhraunivernty edu.in సైటు సందర్శించాలని సూచించారు.

## ఎమ్ఎల్ఆర్ విభాగంలో అతిథి ఉపన్యాసం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్స్ విభాగంలో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా జోనల్ డైరెక్టర్ పోర్టుబ్లేయర్ (అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్) ఈ సందర్భంగా విభాగ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మారుతున్న సాంకేతికతను వినియోగించుకొని సముద్ర ఉత్పత్తులను ప్రాసెసింగే చేసే సాంకేతికతలో వచ్చిన మార్పులను తెలిపారు. విభాగాధిపతి ఆచార్య రమేష్‌బాబుతో పాటు పలువురు విభాగ ఆచార్యులు, పరిశోధకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఇందు కీర్తనకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని పుచ్చకాయల ఇందు కీర్తనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వృక్షశాస్త్ర విభాగం ద్వారా 'స్టడిస్ ఆన్ ప్లాంట్ పాథోజన్ కొలిటో ట్రెకం కొబిటియన్ను కాజంగ్ లీఫ్ స్పాట్ డీసీజ్ ఇన్ సిన్థిలియమ్ సినియయమ్ అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఏయూ ఈ డాక్టరేట్ ప్రధానం చేసింది. సహదేవి మొక్కపై ఏర్పడే వ్యాధికారక శిలీంద్ర కొలిటో ట్రెకం కొబిటియన్ను గుర్తించి క్యాన్సర్ నివారణలో ఈ శిలీంద్ర సహాయపడుతుందని తన పరిశోధన కీర్తన గుర్తించింది. విభాగ ఆచార్యులు పి.కె.రత్నకుమార్ పర్యవేక్షణలో కీర్తన పరిశోధనలు సాగాయి. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేతుల మీదగా ఆయని కార్యాలయంలో కీర్తన డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించింది. ఈ సందర్భంగా కీర్తనను ఏయూ ఉన్నతాధికారులతో పాటు పలువురు విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## మహ్మద్ ఆశిక్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి మహ్మద్ ఆశిక్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ ఇనుస్ట్రుమెంట్ టెక్నాలజీ విభాగంలో 'ఫాస్ట్ అండ్ ఎక్యురేట్ పార్టికిల్ ఫిల్టరింగ్ ఫర్ ట్రేకింగ్ బయోమెడికల్ సిగ్నల్స్ ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆశిక్‌కు ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా ఆయని కార్యాలయంలో మహ్మద్ ఆశిక్ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఎం.రమేష్ పట్నాయక్, ఆచార్య సి.ప్రవీన్ బాబుల సంయుక్త పర్యవేక్షణలో మహ్మద్ ఆశిక్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌తో పాటు వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు మహ్మద్ ఆశిక్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఉషశ్రీకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థిని కె.ఉషశ్రీ డాక్టరేట్ లభించింది. ఏయూ వృక్ష శాస్త్ర విభాగం ద్వారా 'ఆంటీ మైక్రోబియల్ అండ్ యాంటీ ఆక్సిడెంట్ల చర్యలపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్రవిశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వీసీ కార్యాలయంలో ఉషశ్రీ ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. విభాగ ఆచార్యురాలు ఆచార్య డి.సంధ్య దీపిక పర్యవేక్షణలో ఉషశ్రీ పరిశోధనలు సాగాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిఠాపురంలో ఉషశ్రీ అధ్యాపకురాలుగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు ఉషశ్రీకు అభినందనలు తెలియజేశారు.

### ఏయూను సందర్శించిన

# ఐసీసీఆర్ జోనల్ డైరెక్టర్

### ఉన్నత విద్యకు ఏయూ అందిస్తున్న సహకారం పట్ల హర్షం

### విదేశీ విద్యార్థులు ఏయూను ఎంపిక చేసుకోవడం పట్ల హర్షం



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ జోనల్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డితో ఆయని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఏయూ ఉన్నత విద్యాభివృద్ధికి అందిస్తున్న సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక శాతం మంది విదేశీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకోవడానికి ఆసక్తి కనభరచడం హర్షణీయమన్నారు. ఏయూలో కల్పిస్తున్న వసతులు, బోధన విధానం తదితర అంశాలను తనను ఆకట్టుకుంటున్నాయన్నారు.

# ఏయూలో.. క్లినికల్ ఎంబ్రియాలజీ కోర్సులు

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో క్లినికల్ ఎంబ్రియాలజీ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఏయూ, లైఫ్ ఫెర్టిలిటీ సంస్థతో సంయుక్తంగా రెండేళ్ల కాల వ్యవధితో మాస్టర్ ప్రోగ్రాం ఇన్ క్లినికల్ ఎంబ్రియాలజీ, ఏడాది కాల వ్యవధితో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ క్లినికల్ ఎంబ్రియాలజీ కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల వెల్లడించారు. దేశంలో ఇటువంటి కోర్సులను అందుబాటులోకి తెచ్చిన తొలి ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తుందన్నారు. ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను అనుసంధానం చేసిన కోర్సులుగా ఇవి ఎంతో ప్రత్యేకంగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా కోర్సు వివరాలతో కూడిన బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. విద్యావిధానంలో గడచిన నాలుగేళ్లుగా సీఎం వైఎస్ జగన్ సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. లైఫ్ ఫెర్టిలిటీ సెంటర్ వైద్యుడు డాక్టర్ కె. మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతీ అరుగురిలో ఒకరు సంతానలేమితో ఇబ్బంది పడుతున్నారన్నారు. పరిశ్రమ, విద్యారంగం కలిసి ఇటువంటి కోర్సులను ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. నాలుగు సెమిస్టర్లలో అత్యధిక భాగం ప్రాక్టికల్గా నేర్చుకోవాల్సి ఉంటుందని, ఒక పూర్తి సెమిస్టర్ ఇంటర్నషిప్‌కు కేటాయించామన్నారు. పూర్తి కోర్సు విధివిధానాలను వివరించారు. .రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీపెన్ మాట్లాడుతూ నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు, వ్యక్తిగత ప్రగతిలో యువత ఆచరణలో పెట్టడం ఎంతో అవసరమన్నారు. పార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.





## గ్లోబల్ సిటీగా విశాఖాభివృద్ధే..

# సీఎం విజన్

**ఏయూ న్యూస్, మార్చి :** రాష్ట్రానికి ఒక సంపదగా విశాఖ నగరాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన నాక్ విజయోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏయూ నాక్‌లో ఏ ప్లస్ ప్లస్ 3.74 సీజీపీఏ సాధించిన అధికారిక సర్టిఫికెట్లను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సమక్షంలో ప్రిన్సిపాల్స్‌కు అందజేశారు. ఏయూ సాధించిన గ్రీన్ యూనివర్సిటీ అవార్డును సైతం వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్లకు అందజేశారు. అనంతరం మంత్రి బొత్స మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విశాఖ అభివృద్ధిపై తన విజన్ వివరించారన్నారు. రాష్ట్రానికి ఐకాన్‌గా విశాఖను అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజన్ అన్నారు. ఏయూ అచార్యులు, నిపుణులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని విభిన్న రంగాలలో విశాఖను ఎలా అభివృద్ధి చేయాలనే విషయంపై డాక్యుమెంటరీలు రూపొందించడంతో పాటు తగిన సూచనలు, సలహాలు అందించాలన్నారు. అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు అవసరమన్న ఆయన తక్కువ ఖర్చుతోనే విశాఖను రాజధానిగా, అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేయవచ్చన్నారు. గత ఐదేళ్లలో విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 75వేల కోట్లు ఖర్చు చేసిందన్న ఆయన ఈ ఖర్చును రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్ పెట్టుబడిగా సీఎం జగన్ భావిస్తున్నారన్నారు. ఎడ్ ఎక్స్ కోర్సుల్లో ఇప్పటికే 4 లక్షల మంది నమోదు చేసుకున్నారని, దీని వల్ల విదేశీ విశ్వవిద్యాలయాలు అందించే కోర్సులను మన రాష్ట్ర విద్యార్థులు చదివే అవకాశం కలుగుతుందన్నారు. దీనికి అవసరమైన ఖర్చును పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని సీఎం నిర్ణయించారన్నారు. ప్రతీ అంశాన్ని రాజకీయ కోణంతో చూడటం, బురదజల్లడం ఇటీవల కాలంలో ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిపోయిందన్నారు. రాజకీయాల కోసం ముఖ్యమంత్రి ఏనాడు ఏ పనీ చేయలేదన్నారు. అంతర్జాతీయ నగరంగా, దేశంలోని అగ్రగామి నగరాల్లో ఒకటిగా విశాఖను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నాక్‌లో ఏయూ అత్యుత్తమ స్థానం సాధించడంలో వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు కీలకపాత్ర పోషించారన్నారు. వారి కుటుంబ వేడుకగా భావించి నాక్‌కు సిద్ధమయ్యారన్నారు. దీంతో నాక్‌లో 7 ఏళ్ల కాలవ్యవధితో ఉత్తమ ర్యాంకు లభించగలిగామన్నారు. దీంతో పాటు క్యాంపస్‌ను పర్యావరణ హితంగా తీర్చిదిద్దుతున్నందుకు గాను ఇటీవల ఏయూకు ప్రతిష్టాత్మకు గ్రీన్ యూనివర్సిటీ అవార్డు లభించిందన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే బలమైన సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పనిచేస్తున్నాదన్నారు. ఇందుకు అనుగుణంగా ఏయూ అన్ని వేళలా సహకారం అందిస్తుందన్నారు. 2025 నాటికి 500 అంకుర సంస్థలతో ఐదువేల మందికి ఉపాది కల్పన లక్ష్యంగా ఏయూ ముందుకు సాగుతుందన్నారు. విశాఖను సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహాన్ని ఏయూ అందిస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య నరసింహారావు, ఆచార్య శ్రీనివాసరావు, ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య శశిభూషణరావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య శోభశ్రీ, ఆచార్య భట్టిలతో పాటు వర్సిటీ ఆచార్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.










---

## సామర్థ్యాలు, నైపుణ్యాలను

# యువత నిత్యం 'రీబూట్' చేసుకోవాలి



▶▶ మొదటి పేజీ తరువాయి

తమ నైపుణ్యా లకు పదునుపెడుతూ, ప్రణాళికలను మార్చుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. యువత చేసే అద్భుతాల కోసం దేశం ఎదురు చూస్తుందన్న ఆయన అమెరికా, చైనా దేశాలలో యువత తక్కువగా ఉందన్నారు. అయితే భారత్‌కు యువతే అతిపెద్ద సంపదగా ఉన్నారన్నారు. యువత వారి వారి ఫ్యాషన్‌ను ఫాలో అవుతూనే సమాజాభివృద్ధి దిశగా అద్భుతాలు సృష్టించాలన్నా రు. నేటి తరం యువత సినిమా నటులను ఆరాధించడం ఎక్కువగా జరుగుతోందన్న ఆయన వారు కేవలం మనకి ఆహ్లాదాన్ని పంచే నటులు మాత్రమే అనే విషయాన్ని మరచిపోవద్ద న్నారు. మన జీవితానికి నిజమైన రోల్ మోడల్స్ మన తల్లిదండ్రులు మాత్రమేనన్నారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలలో తీవ్రమైన పోటీ నెలకొందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో జాబ్ కట్స్ పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు యువత సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు నైపుణ్యాలను మెరుగు పర్చుకోవడమే ప్రధానమనే విషయాన్ని మరచిపో కూడదన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె.భట్టి మాట్లాడుతూ ఏయూ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతిభకు కొదవలేదన్నారు. చాలా మంది విద్యార్థులు అద్భుత విజయాలను సాధిస్తున్నారన్నారు. కళాశాల ప్రాంగణ ఎంపికల్లో 90 శాతం మందికిపైగా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించారని వెల్లడించా రు. కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శిగా నిలవాలని, వారితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. అనంతరం 'రీబూట్ 2కె24' ప్రత్యేక సంచికను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన్ని ప్రిన్సిపల్‌తో పాటు విభాగ ఆచార్యులు సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆచార్య ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభాగ విద్యార్థుల చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.



# నైపుణ్యం దిశగా అడుగులు వేయండి




**ఏయూ న్యూస్, మార్చి :** ఆధునిక నైపుణ్యం దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఈసిఈ విభాగ దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అల్‌రౌండ్ స్కిల్స్ ఎంతో అవసరమన్నారు. మార్పులను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్దంగా ఉండాలన్నారు. యువత కోసం అవధుల్లేని అవకాశాలు సిద్దంగా ఉన్నాయన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏయూను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. ప్రతీ విభాగంలో 80 శాతం మందికిపైగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ఏయూని ప్రపంచంతో కనెక్ట్ చేసే బాధ్యత విద్యార్థులదేనన్నారు. సాంకేతికత అవసరం, ప్రాధాన్యతలను తెలుసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి కొన్ని సామర్థ్యాలను కలిగి ఉంటారని, వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ విభాగాలలో ప్రయోగశాలల అభివృద్ధికి అవసరమైన నిధులను ఏయూ అందించి పూర్తిస్థాయిలో ఆధునీకరించిందన్నారు. ప్రాజెక్టులు, పేటెంట్‌లపై దృష్టిసారించాలన్నారు. నాక్‌లో అత్యుత్తమ స్కోర్‌ను కైవసం చేసుకోవడంతో పాటు 1200 మంది విదేశీ విద్యార్థులు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలతో ఏయూ జాతీయ స్థాయిలో పేరుగాంచిందన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి శ్రీదేవి, పూర్వ విభాగాధిపతి ఆచార్య రాజేష్ కుమార్, విబాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఏయూ సివిల్ ఇంజనీరింగ్‌లో
# ఉత్సాహంగా ఎత్నిక్ డే వేడుకలు

**ఏయూ న్యూస్, మార్చి :** భారతీయ సంస్కృతి ఎంతో విశిష్టమైనదని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఇటీవల ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎత్నిక్ డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వైవిధ్యమైన భాషలు, కట్టుబాట్లు, వస్త్రధారణ, జీవన విధానాలు కలిగి ఉన్న సుందర దేశంగా భారత్ నిలుస్తుందన్నారు. దేశ ప్రజలందరినీ ఐక్యం చేసినది మన సంస్కృతేనన్నారు. ఈ కార్యక్రమంలో విదేశీ విద్యార్థులు భాగం కావడం మంచి పరిణామమన్నారు. దేశానికి రక్షణగా యువతరం నిలుస్తారన్నారు. ముువత తమ సామర్థ్యాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, విభాగ ఆచార్యులు వీసీతో ఉత్సాహంగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## విద్యార్థులను అభినందించిన వీసీ




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగం విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి అభినందించారు. ప్రాంగణ నియామకాలలో భాగంగా విభాగ విద్యార్థులు ఎన్.వి.పి. భాగ్యశ్రీ, షేక్ అభీదలు జెఎస్‌డబ్ల్యూ సంస్థలోను, ఆర్.స్వరూప ఏస్సెంచెర్ సంస్థలోను, ఎన్.పవన్ యూపీఎస్సీలో జియో సైంటిస్ట్‌గాను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని ఆయని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడంతో వీసీ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, జియాలజీ విభాగాధిపతి ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి, అంతర్జాతీయ వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ వార్డెన్‌గా ఆచార్య ఈశ్వర్ కుమార్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా ఏయూ ఫార్మశీ విభాగం ఆచార్యులు కె.ఈశ్వర్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ నుంచి ఆయన ఉత్తర్వ్యాలు అందుకున్నారు. దీంతో పాటు ఆయన వర్సిటీ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల అసోసియేట్ డీన్‌గా కూడా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో ఐటిడిఎస్ కేంద్రం ఏర్పాటు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ స్టడీస్(ఐటిడిఎస్) కేంద్రం ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనను ఐటిడిఎస్ ఛైర్మన్ కాట వెంకటరెడ్డి ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సమాజ ఉపయుక్తమైన ఆదివాసీ అభివృద్ధి అధ్యయన సంసన్థు ఏయూలో ఏర్పాటు చేయడానికి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సంసిద్ధత వ్యక్తం చేశారు. దీని కోసం ఏయూ ఎకనామిక్స్ భవనంలో అవసరమైన ప్రాంగణం కేటాయించడానికి ఏయూ తరపున అంగీకారం తెలిపారు. ఏయూ చూపిన చొరవకు ఐటిడిఎస్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ చిక్కాల రిషీద్రరావు, కోశాధికారి శంకర్, కార్యదర్శి వి.మల్లికార్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాక్‌లో జాతీయ స్థాయి

# అత్యుత్తమ స్థానం గర్వకారణం




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్ ర్యాంకింగ్‌లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానం సాధించడం గర్వకారణమని ఇన్ఫినిటం నెట్‌వర్క్ సిఈఓ, ఏయూ పూర్వ విద్యార్థి రాహుల్ రాఘువేంద్ర అన్నారు. ఇటీవల ఆయన ఏయూను సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నాక్‌లో ఏ డబుల్ ప్లస్‌తో 3.74 జిపిఏను ఏయూ సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏయూ ఈ ఘనత సాధించి నేడు జాతీయ స్థాయిలో సత్తా చాటడం హర్షణీయమన్నారు. ఏయూ పూర్వవిద్యార్థిగా ఇది తనకు అమితమైన సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఎలక్ట్రిక్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జునరావు, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఆచార్యుడు ఏయూ సందర్శన



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీకి చెందిన ఆచార్య జ్ఞాన భాస్కర్ సందర్శించారు. గణిత శాస్త్ర విభాగం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. ఉన్నత విద్య, ఉపాధిలో అవకాశాలను వివరించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జ్ఞాన భాస్కర్‌ని వర్సిటీ తరఫున వీసీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.అనూరాధ కామేశ్వరితో పాటు ఆచార్య పి.డి.ఎన్.శ్రీనివాస్, ఆచార్య జి.నానాజీరావు, ఆచార్య ఎన్.రామకృష్ణ, ఆచార్య ఎస్.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతను ప్రోత్సహించండి



**ఏయూ న్యూస్, మార్చి:** చేనేత వస్త్రాలను విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, ఆచార్యులు, విద్యార్థులు ధరిస్తూ ప్రోత్సహించాలని జ్యోతిష్య, వాస్తు పండితుడు లక్కోజు శివరామ కోరారు. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. విశ్వవిద్యాలయాల్లో చేనేత వస్త్రాలను ధరించే విధంగా ప్రోత్సహిస్తే ఎన్నో వందల కుటుంబాలు ఉపాధి పొందుతాయన్నారు.





# కష్టించే తత్వమే.. ఉన్నత భవిష్యత్‌కు సోపానం



**ఏయూ న్యూస్, మార్చి :** కష్టపడి పనిచేసే తత్వం కలిగి ఉంటే ప్రగతిక మార్గం సుగమం అవుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు, ఆచార్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ లక్ష్యాలను స్థిరపరచుకోవడం, నిత్యం వాటిని సాధించే దిశగా చేసే కృషి భవిష్యత్తులో ఎంతో ఉన్నత ఫలితాలను అందిస్తుందన్నారు. సవాళ్లు ఎదురైన సందర్భంలో సమయస్ఫూర్తి, నిజాయితీ కలిగి పనిచేస్తే విజయం సాధించడం సులభమవుతుందన్నారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి విద్యార్థుల ప్రతిభతో పాటు కళాశాల ప్రగతిని వివరించారు. తమ విద్యార్థులు ఆల్‌రౌండ్ ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఎస్.అరుణ, ఆచార్య పి.వి.శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ ప్రదర్శనలతో పాటు సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థులు ఆకట్టుకున్నారు.





# రజితను అభినందించిన వీసీ

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగం పరిశోధకురాలు పి.రజిత లక్ష్మిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ఇటీవల సిఎస్ఐఆర్-ఐఐసిటిలో జరిగిన నేచర్ ఇన్‌స్పైర్డ్ ఇనీషియేటివ్ ఇన్ కెమికల్ ట్రెండ్స్ (ఎన్ఐఐసిటి-2024) అంతర్జాతీయ సదస్సులో పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో రజిత లక్ష్మి బెస్ట్ పోస్టర్ అవార్డుతో పాటు, నగదు పురస్కారం సాధించారు. ఈ సందర్భంగా రజిత వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడంతో ఆయన అభినందించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య వి.సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.





# నాలుగేళ్ల ఏయూ ప్రగతిపై హర్షం

**ఏయూ న్యూస్, మార్చి :** పాశ్చాత్య సాంకేతిక విశ్వవిద్యాలయాలకు ధీటుగా ఏయూ ప్రగతి సాధిస్తోందని ప్రవాస భారతీయుడు కామేష్ చాడ అన్నారు. లండన్‌లో స్థిరపడిన ఆయన ఇటీవల ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూకేలో గ్లోబల్ క్లాడ్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్‌గా పనిచేస్తున్న కామేష్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో ఏయూ సాధించిన అభివృద్ధి, ప్రధానంగా నూతన కోర్సులు ప్రారంభించడం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన రంగాలలో పని చేస్తున్న విధానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో ఏయూ పూర్వ లైబ్రేరియన్ ఆచార్య జనార్ధనరావు, కమాండెంట్ (రిటైర్డ్) ప్రసాదరావు పాల్గొన్నారు..

## ఉజ్వల్ గోయల్‌కు వీసీ అభినందన




**ఏయూ న్యూస్, మార్చి :** జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగం విద్యార్థి ఉజ్వల్ గోయల్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో అభినందించారు. హిందుస్థానీ ప్రచార సభ (ముంబయి) ఆధ్వర్యంలో హిందీయేతర భాషా రాష్ట్రాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో పాల్గొని ఏయూ విద్యార్థి ఉజ్వల్ గోయల్ తృతీయ స్థానంలో నిలిచి రూ.20 వేల నగదు బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా గోయల్‌ను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్, హిందీ విభాగ ఆచార్యులు భారతి, నాగర్మాల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

## ఏయూ సిబ్‌లో నూతన సదుపాయాలు ప్రారంభం





**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస (సిబ్)లో విద్యార్థులకు ఉపయుక్తంగా అభివృద్ధి చేసిన నూతన వసతులను విద్యార్థులతో కలిసి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఆర్ఓ వాటర్ ప్లాంట్, డిజిటల్ లైబ్రరీ, మూడు షటిల్ బాడ్మింటన్ కోర్టులను అందుబాటులోకి తెచ్చారు. దీంతో వీసీ ఆయా సౌకర్యాలను ప్రారంభించారు. డిజిటల్ లైబ్రరీకి అవసరమైన కంప్యూటర్లను ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇ.శంకర రావు బహూకరించారు. విద్యార్థులకు వారి కళాశాల ప్రాంగణంలోనే క్రీడలు ఆడుకునేవిధంగా షటిల్ కోర్టులను నిర్మించారు. విద్యార్థులు విభాగంలో వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆకాంక్షించారు. సిబ్ ద్వారా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ సారాబంధి, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మనుషుల మధ్య ఐక్యత పెంచేది భాషే



**ఏయూ న్యూస్, మార్చి :** మనుషుల్లో ఐక్యత పెంచేది భాషేనని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ అన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో రెండు రోజులు పాటు టిడిఆర్ హబ్, తెలుగు మల్లి ఆస్ట్రేలియా అంతర్జాతీయ ఆధ్వర్యంలో సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశంసాపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విభిన్న అన్ని భాషలకు, సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్న దేశంగా భారతదేశం నిలుస్తుందన్నారు. దేశంలో ప్రాంతీయ భాషల అభివృద్ధికి విశేషమైన కృషి జరుగుతుందన్నారు. నిర్వాకులు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా 130 పేపర్లు ప్రజెంటేషన్ చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు తక్కువ సమయం లో అపూర్వమైన సహాకారాన్ని ఏయూ వీసీ ఆచార్య పివిజీడీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అందించారన్నారు. తెలుగు మల్లి ఆస్ట్రేలియా ప్రతినిధి కె. మల్లికేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్శిటిలో చదవడం విద్యార్థులకు అదృష్టమన్నారు. ఆయనకు ఆంధ్రాయూనివర్శిటిలో ఎంఎ తెలుగు చదవాలని ఉందన్నారు. రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఎంతో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదస్సు సహా కన్వీనర్ ఆచార్య జె.విజయభారతి, డాక్టర్ కె.రాజమాణిక్యంలు రిజిస్ట్రార్‌తో పాటు ఏయూ అకడమిక్ డీన్ ఆచార్య కిషోర్‌బాబు తదితరులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో క్రీడాకారుల సత్తా



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రీడాకారులు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో సత్తాచాటారు. ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 64 కిలోల విభాగంలో ఎస్.పల్లవి, ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడల్లో 81 కిలోల విభాగంలో సిహెచ్. శ్రీలక్ష్మి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసీ వారిని అభినందించడంతో పాటు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, స్పోర్ట్స్ బోర్డు డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, స్పోర్ట్స్ విభాగాధిపతి ఆచార్య పల్లవి, కోచ్ సిహెచ్.రాము, ఎల్బీ కళాశాల వ్యాయామ విద్య విభాగాధిపతి వై.శ్రీనివాసరావు, కృష్ణా కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ ఎస్.సంధ్యారాణి పాల్గొన్నారు.

## ఏయూను అభివృద్ధి చేసిన విధానం అభినందనీయం




**ఏయూ న్యూస్, మార్చి :** గత నాలుగేళ్లగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసిన విధానం అభినందనీయమని ఏయూ భౌతికశాస్త్ర విభాగం పూర్వవిద్యార్థి డాక్టర్ కె.దుర్గా ప్రసాద్ అన్నారు. అహ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసెర్చ్ లాబరేటరీలో విధులు నిర్వర్తిస్తున్న కె.దుర్గాప్రసాద్ ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో పీజీ పూర్తిచేసారు. ఈ సందర్భగా ఆయన ఇటీవల తన విభాగంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కె.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ నా యూనివర్సిటీ... నా విభాగం తనకు ఎంతో గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. ఏయూను అభివృద్ధి చేసి, ఆధునీకరించిన విధానం ఆదర్శనీయమన్నారు. బోధన, మౌళిక వసతులు, పరిసరాలు, భవనాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి నాక్ ర్యాకింగ్‌లో ఏ ప్లస్ ప్లస్ సాధించి జాతీయ స్థాయిలో అత్యుత్తమంగా నిలిపారన్నారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదర రెడ్డి ఎంతో ప్రణాళికతో పనిచేస్తూ అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను పెంపుదల చేయడం, ఇంక్యుబేషన్, స్టార్టప్ సంస్కృతిని వర్సిటీలో పెంపొందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున దుర్గాప్రసాద్‌ని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు, విభాగ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఏపీసీ అధ్యక్షుడిగా ఆచార్య ఎంవీఆర్ రాజు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్ రాజు ఇండియన్ అకాడమీ ఆఫ్ అప్లైడ్ సైకాలజీ (ఐఏపీసీ) జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ పద విలో ఆయన మూడేళ్ల పాటు సేవలు అందించనున్నారు. ఇటీవల పాండిచ్చేరి కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆయన ఈ సంస్థకు ఉపాధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు. ఆయన ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై ఏయూ ఉన్నతాధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు ఆచార్య రాజుకు అభినందనలు తెలిపారు.

# వర్సిటీ పరిసరాల శుభ్రతలో మేము సైతం



**ఏయూ న్యూస్, మార్చి :** విభాగాలు వద్ద బోధన, బోధనేతర ఉద్యోగులు శ్రమదానం చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ పిలుపు నిచ్చారు. ఏయూ పరిపాలనా విభాగం వద్ద ఉద్యోగులు శ్రమదాన కార్యక్రమం చేసారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని శ్రమదాన కార్యక్రమం ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సూచనలు మేరకు శ్రమధాన కార్యక్రమాలు నాక్ కన్నా ముందునుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిపాలనా విభాగం వెనుక చెత్త ను తొలగించి అక్కడ స్కూటర్ స్టాండ్ ఏర్పాటు ప్రత్యేక చర్యలు తీసుంటున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకం ఇప్పటికే నిషేదించబడిందని, విభాగాలు వద్ద ప్లాస్టిక్ వాడరాదని పిలుపు నిచ్చారు. అలాగే చెత్తను డస్ట్‌భిన్ లో వేయాలని ఎక్కడ పడితే అక్కడ వేయరాదని సూచించారు. అలాగే ఎండలు ఉన్నందున చెత్తను మంట పెట్టరాదని చెత్త ఉంటే సంబదిత ఉద్యోగులకు తెలియజేసినట్లు అయితే ట్రాక్టర్ ద్వారా తరలించవచ్చన్నారు. ఉద్యోగులు కృషి తో ఆంధ్రవిశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు.

## ఆంధ్రాయూనివర్శిటీ దేవాలయం లాంటిది



ఆంధ్రాయూనివర్శిటిని వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గారు నాల్గు సంవత్సరాల్లో ఒక దేవాలయం లా చేసారు. ఇక్కడ విద్యార్థులకు ఏం కావాలో అది చేసి చూపించారు. పాడుబడి పడిపోయే విధంగా ఉన్న భవనాలను కోట్లాది రూపాయలుతో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నాడు నేడు ప్రాజెక్టులతో మరామత్తులు చేయించారు. అలాగే గ్రీనరీ పెంచేందుకు విశేష మైన కృషి చేసారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త ఉండేది చెత్తను విభాగాలనుంచి తీసివేయించారు. నాక్ డబుల్ ప్లస్ సాదించిన ఘనత, దేశంలో వర్శిటిని ద్వితీయ స్థానంలో నిల్పారు. పస్తుతం విభాగాలు వద్ద ఉద్యోగులు ప్రతిశనివారం శ్రమధానంతో చెత్తను తోలగించడంతోపాటు మొక్కలు నాటి పెంచాలని నినాధం చేసారు. దీంతో విభాగాలు వద్ద ఎంతో పరిశుభ్రత ఏర్పడింది. పూర్తి పరావరణ పరిక్షణగా యూనివర్శిటి నిల్చింది. కోట్లాది విలువ చేసే భూమిని వెనక్కి రప్పించి యూనివర్శిటికి రప్పించారు. ఇది ఏ వీసీ చేయలేని పనిని చేసి వర్శిటి ఉద్యోగులు, విద్యార్థులు, ఆచార్యులు ప్రశంసలు పోందారు. రెండవ సారి వీసీగా బాధ్యతలు చేపట్టడం వర్శిటి ఉద్యోగులుకు ఎంతో ఆనందం కల్గింది.

డాక్టర్ బి.వి. రమణారెడ్డి సూపరిండెంట్ ఏయూ

## విద్యార్థులకు కావల్సింది వీసీ చేశారు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు కావల్సింది ఏమిటో తెలుసుకుని వారికి కావల్సిన ప్రయోగశాలలు, హాస్టల్ సదుపాయాలు, చదువు పూర్తియిన వెంటనే విద్యార్థులకు ఉద్యోగ నియమకాలు వంటి పనులు చేసారు. క్రమశిక్షణ కల్గినవిద్య అందిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దారు. నాక్ ఎ డబుల్ ప్లస్ సాదించి ఆంధ్రాయూనివర్శిటిని దేశ వ్యాప్తాంగా రెండ స్థానంలో నిల్పిన ఘనత ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి గారికే దక్కింది. ఏయూ లో పలు క్రీడా మైధానాలు అందుబాటులోకి తెచ్చారు. పోలమాంబ గుడి వద్ద ఎన్నో ఏళ్లబట్టి కబ్జాకు గురైన స్థలాలను యూనివర్శిటికి వెనక్కి రప్పించి యూనివర్శిటికి మంచి సహాకారం అందించారు. విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఉద్దేశంలో ఇంకుబేషన్ సెంటర్లు, ఆ హబ్, వంటి భవనాలు ఏర్పాటు చేసి ప్రాజెక్టులు నిర్వహించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. విద్య వైద్యం విద్యార్థులకు అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు సౌత్ క్యాంపస్‌లో ఒక వైద్యశాల, ఇంజనీరింగ్ క్యాంపస్‌లో ఒక వైద్య శాలను అందుబాటులోకి తెచ్చి పిల్లలకు, ఉద్యోగులకు ఉచితంగా మందులు కూడా సరఫరా చేయిస్తున్నారు.

ఎస్.కె. హిమామ్ మోహిద్దీన్ సూపరిండెంట్ ఏయూ

## వీసీ, రిజిస్ట్రార్ జోడితో మరింత అభివృద్ధి



ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విశేషమైన కృషి చేసారు. మంచి మంచి భవనాలు నిర్మాణం, హాస్టల్స్ భవనాలు నిర్మించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.. వర్సిటికి స్థలాలను రప్పించి వర్శిటి భూములు రక్షించారు. క్యాంపస్ మంచి పర్యావరణాన్ని కల్పించారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిగారు,రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ఓఎస్‌డి ఆచార్య కృష్ణమోహన్, వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి గారికి మంచి సపోర్టు చేసి అభివృద్ధికి కృషి చేసారు. నాక్ ఎ ప్లస్ ప్లస్ వచ్చిందంటే వీసీ ఎంతో కష్టపడి విభాగాలకు కూడా మంచి అభివృద్ధి పనులు చేయించారు. అలాగే విద్యార్థులకు మంచి కోర్సులు ఏర్పాటు చేసారు. అలాగే క్రీడలు అభివృద్ధి ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలు విరివిగా చేసారు. పరిపాలనా విబాగం వెనుక ఉన్న స్థలం చెత్తా చెదారంతో నిండి ఉంది ఈ స్థలంను వీసీ రిజిస్ట్రార్ సహాకారంతో ఉద్యోగులు శ్రమదానంతో బాగుచేసి స్కూటర్ స్టాండ్ ఏర్పా టు చేయడం వర్సిటికి ఎంతో మేలు చేకూరుతుందని ఉద్యోగులు వాహనాలు ఉంచడానికి ఈ స్థలం ఎంతో ఉపయోగబడుతుంది.

డాక్టర్ పి.ఎస్ఎన్ వి శాంభమూర్తి, డిప్యూటి రిజిస్ట్రార్ ఏయూ

## సి.ఎం. జగన్ మోహన్ రెడ్డి సార్‌కు ధన్యవాదాలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదెర్డి గారిని రెండవ సారి నియమించినందుకు సి.ఎం వైస్ జగన్ మోహన్ రెడ్డిగారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. యూనివర్శిటి మరింత అభివృద్ధి చేసేందుకు ఆయన ముఖ్యమంత్రి మంచి అవకాశాలు కల్పించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఒక బ్రాండ్ గా విద్యార్థులకు తెలిజేసే విధంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి కృషి చేసారు. విద్యార్థులకు కావల్సిన అన్ని పనులు చేసారు. కోట్లాది విలువ చేసే భూమిని ఎంతో సమర్థవంతంగా ఎదుర్కోని వర్సిటికి భూమిని రప్పించిన ఘనత వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారికే దక్కుతుంది. 70 ఎకరాలు భూమి ఎందుకు పనికి రాకుండా తుప్పలతో ఉన్న స్థలాన్ని దాతలు సహాకారంతో బాగుచేసిన ఏయూకి మంచి క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దారు. కబ్జాకు గురైన భూమి ఆంధ్రాయూనివర్శిటికి చెందినది అని చెప్పి చూపించిన వ్యక్తి వీసీ ప్రసాదరెడ్డి ని గట్స్ ఉన్న వీసీ అని తెలిపారు. విద్యార్థులు ఇక్కడే చదివి ఉద్యోగం తీసుకుని వెళ్లే విధంగా వీసీ ప్రసాదరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఏయూ కన్వెన్షన్ సెంటర్ లో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ఉద్యోగానికి సంబందించిన అపాయింట్ మెంట్ అందించారు. ఇది ఎంతో ఆదర్శనీయంగా మిగతా యూనివర్శిటిలు కు తెలియజేసారు.

మద్ది లక్ష్మణరెడ్డి ఆంధ్రాయూనివర్శిటి

## ఉద్యోగులకు సహాకారం అందించి పనిచేసే వీసీ



ఉద్యోగులకు సహాకారం అందిస్తూ తాను పనిచేసి ఉద్యోగులతో కూడా క్రమశిక్షతో పనిచేసే విధంగా ప్రత్యేకత వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డిగారిలో ఉంది. 4 ఏళ్ల కాలంలో ఏ ఉద్యోగికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా పనిచేయించారు. వర్సిటి ప్రగతి పధంలో నడపాలనే ఉద్దేశ్యం మాత్రమే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి లో ఉంది. విశాఖలో ఎక్కడాలేని విధంగా తుప్పలతో ఉన్న ప్రాంతాన్ని యూనివర్శిటి క్రీడా స్థలంగా తీర్చిదిద్దారు. కోట్లా ది విలువ చేసే ఈ స్థలం లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చేసారు. యూనివర్శిటి నుంచి ఒక్క పైసా కర్చులేకుండా, దాతల సహాకారం తీసుకుని ఉచితంగా పనిచేసిన ఘనత వీసీ ప్రసాదరెడ్డి గారికే దక్కుదుంది. నాక్ డబుల్ ప్లస్ ర్యాంకు తీసుకువచ్చి ఏయూను ఉన్నత స్థానాల్లో నిల్పిన వీసీ గా తామంతా అభినందనలు తెలియజేస్తున్నాం. పనిచేసే ఏవిధంగా ఫలితాలు వస్తాయో చేసి చూపించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి. విద్యార్థులకు నూతన కోర్సులు ఏర్పాటు చేసి ఉద్యోగాలు వచ్చే విదంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి గారికి మా అభినందనలు తెలిజేస్తున్నాను.

ఎం. రాంబాబు సీనియర్ అసిస్టింట్ ఏయూ

## ఏయూలో చూడచక్కని పర్యావరణం



ఆంధ్రాయూనివర్శిటి పర్యావరణ పరిరక్షణగా నిల్చింది. ఎక్కుడ చూసినా మంచి వాతావరణం కల్పించారు. యూనివర్శిటి విద్యార్థులకు కావల్సింది ఈ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి చేసి చూపించారు. ఎన్నో మంచి పనులు చేసి వర్సిటికి ఎంతోమేలు చేకూర్చారు. సిఎం జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన నాడు- నేడు కార్యక్రమంలో వర్సిటి హాస్టల్స్ రిపేర్ చేయించారు. అప్పుడు ఉన్న భవనాలు ఇప్పుడుఉన్న భవనాలు తేడా ఉంది. మంచి అభివృద్ధి చేసారనడానికి నిదర్శనం. విద్యార్థులకు మంచి సౌకర్యాలు కల్పించారు. వీసీ ప్రసాదరెడ్డి అనుభవం కల్గిన అధికారి. విద్యార్థులకు ఎంకావాలో చేసారు. విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించారు. అభివృద్దేధ్యేయంగా వీసీ పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

డి మోహన్ త్రినిధ్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ ఏయూ

Chief Patron Prof. P.V.G.D.Prasad Reddy, Chief Editor & Publisher Prof. M.James Stephen,
Editorial Team Prof. G.Girija sankar, Dr. Ch.Satyanarayana, Mr. P.Ravindrababu, Mr.V.V.S.V.Narasimham,
Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone: 0891-284422